తెలంగాణ ప్రభుత్వం

మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా

## పత్రిక ప్రకటన

నోటిఫికేషన్ నెం: A1/1723/2017-2026,
తేది: 22.09.2026

హనుమకొండ జిల్లాలోని (03) ఐ.సి.డి.ఎస్. (ICDS) ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్లు పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరడమైనది.

**ముఖ్యమైన తేదీలు:**

దరఖాస్తు ప్రారంభ తేది: 22.09.2026, దరఖాస్తు ముగింపు తేది: 06.10.2026 (సాయంత్రం 05:00 గంటల వరకు)

**ప్రాజెక్టుల వారీగా ఖాళీల వివరాలు:**

| క్రమ సంఖ్య | ప్రాజెక్టు పేరు | అంగన్ వాడీ టీచర్ పోస్టుల ఖాళీ వివరము |
|---|---|---|
| 1 | భీమదేవరపల్లి | 23 |
| 2 | హనుమకొండ | 19 |
| 3 | పరకాల | 13 |
| | మొత్తం | 55 |

**ముఖ్య నిబంధనలు మరియు అర్హతలు**

- విద్యార్హత: అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు అభ్యర్థులు తప్పనిసరిగా ఇంటర్మీడియట్ లేదా 12వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.
- వయస్సు: అభ్యర్థుల వయస్సు తేదీ:01.07.2026 నాటికి 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి.
- స్థానికత: అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు, అభ్యర్థి తప్పనిసరిగా స్థానిక మహిళ అయి ఉండాలి. పట్టణ ప్రాంతాలలో మున్సిపాలిటీ/ కార్పొరేషన్ అయితే అంగన్‌వాడీ కేంద్రం ఉన్న వార్డు/ డివిజన్ నివాసి అయి ఉండాలి, గ్రామీణ ప్రాంతాలలో అయితే అంగన్‌వాడీ కేంద్రం ఉన్న గ్రామ పంచాయతీ నివాసి అయి ఉండాలి.

**ఎంపిక ప్రమాణాలు:**

- ఎస్టీ సబ్ ప్లాన్ కింద ఎస్టీ వర్గానికి కేటాయించిన అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు, అదే గ్రామం/ఆవాసం/హాబిటేషన్ నుండి వచ్చిన ఎస్టీ అభ్యర్థులు మాత్రమే అర్హులు.
- ఎస్సీ సబ్ ప్లాన్ కింద ఎస్సీ వర్గానికి కేటాయించిన అంగన్వాడీ టీచర్ పోస్టుకు అదే గ్రామ పంచాయతీలోని ఎస్సీ అభ్యర్థులు అర్హులు.

**రిజర్వేషన్:**

- ఎస్సీ సబ్-ప్లాన్ కింద ఎస్సీ కేటగిరీకి రిజర్వు చేయబడిన ఖాళీల విషయంలో, ఎస్సీ గ్రూప్-I, ఎస్సీ గ్రూప్-II మరియు ఎస్సీ గ్రూప్-III వర్గాలకు చెందిన అర్హులైన అభ్యర్థులందరినీ ఎంపిక ప్రక్రియ కోసం పరిగణనలోకి తీసుకోబడును.
- ఎస్సీ రోస్టర్ కేటాయించిన గ్రూపుకు చెందిన అర్హులైన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
- సంబంధిత కేటాయించిన గ్రూపులో అభ్యర్థులు అందుబాటులో లేని పక్షంలో, అమలులో ఉన్న రిజర్వేషన్ నిబంధనల ప్రకారం తరువాతి ఎస్సీ ఉపవర్గాల అభ్యర్థులతో ఆ ఖాళీలను భర్తీ చేస్తారు.

➢ అంగన్‌వాడీ టీచర్ ఎంపిక కోసం దివ్యాంగులను పరిశీలించేటప్పుడు, మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా విడుదల చేసిన G.O. Ms. No. 39, తేది:06.09.2011 లోని ఈ క్రింది మార్గదర్శకాలు అనుసరించబడును.

1. వినికిడి పరికరాన్ని ఉపయోగించి వినగలిగిన వారు.
2. అంధత్వం ఉన్నప్పటికీ (Escort) ఇతరుల సహాయం లేకుండా విధులు నిర్వర్తించు కోగలిగిన వారు.
3. కాళ్ళు, చేతులకు సంబంధించిన అంగ వైకల్యం కలిగినప్పటికీ పూర్వ ప్రాథమిక విద్యను నేర్పుటకు గానీ, పిల్లల సంరక్షణ కు ఏలాంటి ఆటంకం లేకుండా చేయగలిగిన వారు.

<u>అభ్యర్థుల ఎంపిక క్రింది ప్రమాణాల ఆధారంగా జరుగుతుంది: మొత్తం మార్కులు 100</u>

- ఇంటర్మీడియట్/ 12 వ తరగతి మార్కుల మెరిట్: 70 మార్కులు.
- ప్రత్యేక కేటగిరీలు: వితంతువులు : 5 మార్కులు, అనాధలు: 10 మార్కులు, దివ్యాంగులు: 5 మార్కులు.
- జిల్లా ఎంపిక కమిటీ నిర్వహించే ఇంటర్వ్యూ - 10 మార్కులు.

<u>ఆన్ లైన్లో అప్ లోడ్ చేయవలసిన ధ్రువపత్రాలు (Scanned copies)</u>

1. పుట్టిన తేది / వయస్సు ధృవీకరణపత్రము (SSC certificate).
2. కుల ధృవీకరణపత్రము తహసిల్దార్ చే ధ్రువీకరించి ఉండాలి.
3. విద్యార్హత ధృవీకరణపత్రము.
4. నివాస ధృవీకరణపత్రము. తహసిల్దార్ చే ధ్రువీకరించి ఉండాలి.
5. అంగవైకల్యం కలిగిన వారు సదరం సర్టిఫికెట్ **కలిగి ఉండాలి.**
6. వితంతువు అయితే భర్త మరణ ధృవీకరణపత్రము.
7. అనాథ అయితే అనాథ సర్టిఫికేట్ (జే.జే. ఆక్ట్-2015 ప్రకారం).

<u>అభ్యర్థులకు ముఖ్యమైన సూచనలు:</u>

➢ <u>ఆన్‌లైన్ తప్పనిసరి</u>: మ్యాన్యువల్, తపాలా (Post), ఈ-మెయిల్ లేదా ప్రజావాణి/CDPO/DWO కార్యాలయాల్లో నేరుగా ఇచ్చే దరఖాస్తులు స్వీకరించబడవు.

ఆన్‌లైన్ దరఖాస్తు & పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్: http://wdcw.tg.nic.in నందు చూడగలరు. ఈ నోటిఫికేషన్ పూర్తిగా రద్దు పరచటానికి గానీ, మార్పులు చేయడానికిగానీ జిల్లా కలెక్టర్/ చైర్మన్ గారికి పూర్తి అధికారం కలదు.

M. Vishu

జిల్లా సంక్షేమ అధికారి
హనుమకొండ జిల్లా

# నమస్తే తెలంగాణ

## అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ

హనుమకొండ, సెప్టెంబర్ 20 : జిల్లాలోని మూడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న 55 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి ఆదివారం జిల్లా సంక్షేమాధికారి ఎం విశ్వజ నోటిపికేషన్ జారీ చేశారు. అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. భీమదేవరపల్లి ప్రాజెక్టులో 23, హనుమకొండలో 19, పరకాలలో 13 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తుల ప్రక్రియ ఈ నెల 22న ప్రారంభమై అక్టోబర్ 6తో ముగుస్తుందని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, 2026 జూలై 1 నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థి సంబంధిత అంగన్‌వాడీ కేంద్రం ఉన్న ప్రాంతానికి చెంది ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత వార్డు/డివిజన్, గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత పంచాయతీ నివాసితులకే అర్హత ఉంటుందని తెలిపారు. ఇంటర్ మార్కులకు 70, జిల్లా ఎంపిక కమిటీ ఇంటర్వ్యూకు 10 మార్కులు కేటాయించినట్లు పేర్కొన్నారు. అలాగే, ప్రత్యేక కేటగిరీల్లో వితంతువులకు 5, అనాథలకు 10, దివ్యాంగులకు 5 మార్కులు ఉంటాయని తెలిపారు. దరఖాస్తులను http://wdcw.tg.nic.in వెబ్ సైట్ ద్వారా మాత్రమే సమర్పించాలని సూచించారు.

**జిల్లాలో 55 టీచర్ పోస్టులు**

21/09/2026 | Hanumakonda | Page : 2
Source : https://epaper.ntnews.com/

# సాక్షి

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

- 55 అంగన్‌వాడీ టీచర్ల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల




**కాజీపేట అర్బన్:** హనుమకొండ జిల్లాలోని మూడు ప్రాజెక్ట్‌ల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో 55 టీచర్ల పోస్టుల భర్తీకి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈనెల 22నుంచి వచ్చే నెల 6వ తేదీలోపు ఆన్‌లైన్‌లో wdcw.tg.nic.in దరఖాస్తు చేసుకోవాలి. పుట్టిన తేదీ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, విద్యార్హతలు, నివాసం పత్రం అవసరం. వికలాంగులు సదరం సర్టిఫికెట్, వితంతువులు భర్త డెత్ సర్టిఫికెట్, అలాగే అనాథలు అనాథ సర్టిఫికెట్ జతపర్చాలి.

**అర్హతలు ఇలా..**

అంగన్‌వాడీ టీచర్ పోస్టుకు 12వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. 01.07.2026 నాటికి 18 నుంచి 35 ఏళ్ల వయస్సు మధ్య ఉండాలి. స్థానికతకు మొదటి ప్రాధాన్యం ఉంటుంది.

**ఎంపిక ఇలా..**

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద ఆయా వర్గానికి కేటాయించిన పోస్టుకు అదే గ్రామానికి చెందిన స్థానికులకే ప్రాధాన్యం. దివ్యాంగులు, వినికిడి పరికరాలతో వినగలిగిన వారు, ఇతరుల సాయం లేకుండా విధులు నిర్వహించే అంధులు, కాళ్లు, చేతుల సంబంధిత అంగవైకల్యం ఉన్నా కూడా ప్రీస్కూల్ బోధనకు ఆటంకం కాకుండా ఉంటే అర్హులు.

**అంగన్‌వాడీ టీచర్ల పోస్టుల ఖాళీలు**

భీమదేవరపల్లి –23

హనుమకొండ –19

పరకాల –13

**పరీక్ష విధానం..**

అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి 100 మార్కుల పరీక్ష ఉంటుంది. ఇందులో ఇంటర్ మార్కుల మెరిట్ ఆధారంగా 70 మార్కులు, వితంతువులకు 5 మార్కులు, అనాథలకు 10, దివ్యాంగులకు 5 మార్కులు అదనం. జిల్లా ఎంపిక కమిటీ నిర్వహించే ఇంటర్వ్యూకు 10 మార్కులు ఉంటాయి.

21/09/2026 | Parkal | Page : 9
Source : https://epaper.sakshi.com/